# సామెతలు 2వ అధ్యాయము

నా కుమారుడా, నీవు నా మాటల నంగీకరించి నాఆజ్ఞలను నీ యొద్ద దాచుకొనినయెడల
2 జ్ఞానముకు నీ చెవియొగ్గి హృదయపూర్వకముగా, వివేచన నభ్యసించిన యెడల
3 తెలివికై మొఱ్ఱపెట్టినయెడల, వివేచనకై మనవి చేసినయెడల
4 వెండిని వెదకినట్లు దాని వెదకిన యెడల, దాచబడిన ధనమును వెదకినట్లు దాని వెదకిన యెడల
5 యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట యెట్టిదో నీవు గ్రహించెదవు. దేవునిగూర్చిన విజ్ఞానము నీకు లభించును
6 యెహోవాయే జ్ఞానమిచ్చువాడు. తెలివియు వివేచనయు ఆయన నోటనుండి వచ్చును.
7 ఆయన యథార్థవంతులను వర్ధిల్లజేయును, యుక్తమార్గము తప్పక నడుచుకొనువారికి ఆయన కేడెముగా నున్నాడు
8 న్యాయమును తప్పిపోకుండ ఆయన కనిపెట్టును,తన భక్తుల ప్రవర్తనను ఆయన కాచును
9 అప్పుడు నీతి న్యాయములను, యథార్థతను ప్రతి సన్మార్గమును నీవు తెలిసికొందువు
10 జ్ఞానము నీ హృదయమును జొచ్చును. తెలివి నీకు మనోహరముగా నుండును
11 బుద్ధి నిన్ను కాపాడును వివేచన నీకు కావలికాయును
12 అది దుష్టుల మార్గమునుండియు, మూర్ఖముగా మాటలాడువారి చేతిలోనుండియు నిన్ను రక్షించును.
13 అట్టివారు చీకటి త్రోవలలో నడువవలెనని యథార్థమార్గములను విడిచిపెట్టెదరు
14 కీడుచేయ సంతోషించుదురు. అతిమూర్ఖుల ప్రవర్తనయందు ఉల్లసించుదురు.
15 వారు నడుచుకొను త్రోవలు వంకరవి, వారు కుటిలవర్తనులు
16 మరియు అది జారస్త్రీనుండి మృదువుగా మాటలాడు పరస్త్రీనుండి నిన్ను రక్షించును.
17 అట్టి స్త్రీ తన యౌవనకాలపు ప్రియుని విడుచునది. తన దేవుని నిబంధనను మరచునది
18 దాని యిల్లు మృత్యువునొద్దకు దారితీయును. అది నడచు త్రోవలు ప్రేతలయొద్దకు చేరును
19 దానియొద్దకు పోవువారిలో ఎవరును తిరిగిరారు. జీవమార్గములు వారికి దక్కవు. నా మాటలు వినినయెడల
20 నీవు సజ్జనుల మార్గమందు నడుచుకొందువు. నీతిమంతుల ప్రవర్తనల ననుసరించుదువు
21 యథార్థవంతులు దేశమందు నివసించుదురు, లోపములేనివారు దానిలో నిలిచియుందురు
22 భక్తిహీనులు దేశములో నుండకుండ నిర్మూలమగుదురు. విశ్వాసఘాతకులు దానిలోనుండి పెరికివేయబడుదురు.

# Proverbs 2

1My son, if thou wilt receive my words, and hide my commandments with thee;

2So that thou incline thine ear unto wisdom, and apply thine heart to understanding;

3Yea, if thou criest after knowledge, and liftest up thy voice for understanding;

4If thou seekest her as silver, and searchest for her as for hid treasures;

5Then shalt thou understand the fear of the LORD, and find the knowledge of God.

6For the LORD giveth wisdom: out of his mouth cometh knowledge and understanding.

7He layeth up sound wisdom for the righteous: he is a buckler to them that walk uprightly.

8He keepeth the paths of judgment, and preserveth the way of his saints.

9Then shalt thou understand righteousness, and judgment, and equity; yea, every good path.

10When wisdom entereth into thine heart, and knowledge is pleasant unto thy soul;

11Discretion shall preserve thee, understanding shall keep thee:

12To deliver thee from the way of the evil man, from the man that speaketh froward things;

13Who leave the paths of uprightness, to walk in the ways of darkness;

14Who rejoice to do evil, and delight in the frowardness of the wicked;

15Whose ways are crooked, and they froward in their paths:

16To deliver thee from the strange woman, even from the stranger which flattereth with her words;

17Which forsaketh the guide of her youth, and forgetteth the covenant of her God.

18For her house inclineth unto death, and her paths unto the dead.

19None that go unto her return again, neither take they hold of the paths of life.

20That thou mayest walk in the way of good men, and keep the paths of the righteous.

21For the upright shall dwell in the land, and the perfect shall remain in it.

22But the wicked shall be cut off from the earth, and the transgressors shall be rooted out of it.